PRGI NO: TGTEL/25/A2356

# మేకార్తి దినపత్రిక

బుధవారం 01-04-2026 | పేజీలు : 6 | వెల రు : 4/- | సంపుటి : 1 సంచిక : 208 | WWW.MEKARTHI DINAPATRIKA.COM

జర్నలిస్టులకు ఆహ్వానం
నూతనంగా ప్రారంభించిన మేకార్తి దినపత్రిక పత్రికలో
అన్ని జిల్లాల్లో స్టాఫర్లుగా,మండలాల్లో విలేకర్లుగా పనిచేయుటకు
జర్నలిస్టులు కావలెను
సంప్రదించాల్సిన నెంబర్స్
9014726022,6302041083

# ఆహార కల్తీ నియంత్రణ సరికొత్త వ్యవస్థ



- ఈగల్, హైడ్రా తరహాలో ఏర్పాటు ఆలోచన
- నిత్యావసరాలు అక్రమ నిల్వ చేస్తే కఠిన చర్యలు
- సన్నబియ్యం పంపిణీతో బ్లాక్ మార్కెట్ తగ్గింది
- వాణిజ్య పంటలవైపు రైతులను ప్రోత్సహిస్తున్నాం
- త్వరలోనే ప్రజలకు క్యాన్సర్ టెస్టుల నిర్వహణ
- 50 శాతం సీట్లు పెంపు వెనక పెద్ద కుట్ర
- దక్షిణభారతదేశానికి తీవ్ర అన్యాయం చేసే ఎత్తుగడ
- దీనికోసం బిజెపి లక్ష్మణ రాజీనామా చేయాలి
- కెసిఆర్ వల్లనే తనకు మంచి పేరు వస్తోంది
- మీడియా చిట్‌చాట్‌లో సిఎం రేవంత్ రెడ్డి

ఈగల్, హైడ్రా తరహాలో ఆహార కల్తీ నియంత్రణకు సరికొత్త వ్యవస్థను తీసుకొస్తామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. దేశంలో చట్టాలను అధ్యయనం చేసి పకడ్బందీ వ్యవస్థను రూపొందిస్తామన్నారు. మరోవైపు పంటకు ధర నిర్ణయించే అవకాశం రైతుకు లేకుండా పోయిందని, వారి అవసరాలను ఆసరాగా చేసుకొని దళారులు దోపిడీ చేస్తున్నారని సీఎం వ్యాఖ్యానించారు. రైతుల హక్కులను కాపాడేందుకు కనీస మద్దతు ధర చట్టం తీసుకొచ్చినట్లు గుర్తు చేశారు. సోమవారం ఆయన మీడియాతో చిట్‌చాట్‌గా మాట్లాడారు. నిత్యావసరాలను అక్రమంగా నిల్వ ఉంచడం హత్యానేరం కంటే ఎక్కువే. ప్రజలకు దొడ్డుబియ్యం ఇవ్వడం వల్ల ప్రయోజనం లేదని గ్రహించాం. 86 శాతం ప్రజలు సన్నబియ్యం పొందుతున్నారు. అర్హులందరికీ రేషన్‌కార్డు ఇచ్చాం. రైతులకు లాభం చేకూర్చడమే కాదు..పేదల ఆకలి తీరుస్తున్నాం. సన్నబియ్యం పంపిణీతో బ్లాక్ మార్కెట్ మాఫియా తగ్గింది. వాణిజ్య పంటలవైపు రైతులను ప్రోత్సహిస్తున్నాం అని అన్నారు.పంట మార్పిడి విషయంలో రైతులపై ఒత్తిడి తీసుకురామని.. వారికి అవగాహన కల్పిస్తామని తెలిపారు. పేదలకు ఇచ్చే సన్న బియ్యం కోసం రూ.14,560 కోట్లు ఖర్చు పెడుతున్నామని, దాంట్లో కోతలు పెట్టమని స్పష్టం చేశారు. సన్న బియ్యం పక్కదారి పట్టడం లేదని తెలిపారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సన్న బియ్యంతో అసెంబ్లీలో అందరికీ మంచి భోజనం పెట్టారన్నారు.

2లో

## విశాఖ యువతి మౌనిక హత్య

**ఒళ్లు గగుర్పొడిచే నిజాలు**

మౌనికను కిరాతకంగా చంపేసి..

రక్తపు వాసన రాకుండా సెంటు కొట్టి..



2లో..

## సహజీవన జంటలకు కుటుంబ హోదా:

**జనగణనపై కేంద్రం**



## ముంచుకొస్తున్న మంచినీటి సమస్య !



## ఏపీ, తెలంగాణ ఇంటర్ ఫలితాలు ఎప్పుడంటే?



- తెలుగు రాష్ట్రాల్లో ఇంటర్ ఫలితాలను వీలైనంత త్వరగా విడుదల చేసేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు.



తెలుగు రాష్ట్రాల్లో ఇంటర్ ఫలితాలను వీలైనంత త్వరగా విడుదల చేసేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఏప్రిల్ రెండో వారం లోగా ఈ ఫలితాలను ప్రకటించే దిశగా రంగం సిద్ధం చేస్తున్నారు. తెలంగాణలో ఇప్పటికే పరీక్షలు పూర్తయి మూల్యాంకనం మొదలు కాగా.. ఏపీలో ప్రధాన పరీక్షలు బుధవారంతో ముగిశాయి. ఈ నేపథ్యంలో మార్చి 21 నుంచి ఏపీలో జవాబుపత్రాల మూల్యాకనం మొదలుకానున్నట్లు ఏపీ ఇంటర్ బోర్డు కార్యదర్శి రంజిత్ బాషా తెలిపారు.

## చివరి ధాన్యం గింజ వరకు కొంటాం



- 8గంటల్లోనే రైతుల ఖాతాల్లోకి డబ్బులు
- కోవూరు మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రం
- ఎమ్మెల్యే ప్రశాంతితో కలిసి పరిశీలించిన మంత్రి నాదెండ్ల

చివరి ధాన్యం గింజ వరకు కొనుగోలు చేస్తామని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. ధాన్యం అమ్మిన ఎనిమిది గంటల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బులు పడేలా చూస్తున్నామని మంత్రి అన్నారు. క్షేత్రస్థాయిలోనూ రైతులు.. డబ్బులు వేగంగా పడుతున్నాయని చెప్పడం ఆనందంగా ఉందని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో ప్రత్యేకంగా కల్లాలు ఏర్పాటు చేస్తామని ఆయన ప్రకటించారు. నెల్లూరు జిల్లా సాగు చాలా ప్రత్యేకమైనదని మంత్రి అన్నారు. రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలతో పోలిస్తే 40 నుంచి 60 రోజులు ఆలస్యంగా దిగుబడి వచ్చే ప్రాంతమిది అని చెప్పుకొచ్చారు. సోమవారం ఉదయం కోవూరు మండలం ఇనమడుగులోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంత్రి నాదెండ్ల మనోహర్, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి పరిశీలించారు.

2లో..

## ఆళ్లకు హైకోర్టులో చుక్కెదురు



**మూడు పిటిషన్లు కొట్టివేసిన హైకోర్టు**

ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులో వైసీపీ నేత, మంగళగిరి మాజీ ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి దాఖలు చేసిన మూడు పిటిషన్లను ఏపీ హైకోర్టు కొట్టివేసింది. ఇన్నర్ రింగ్ రోడ్డు కేసు దర్యాప్తును సీబీఐకి అప్పగించాలని, విజయవాడ ఏసీబీ కోర్టు నుంచి ఎంపీ, ఎమ్మెల్యేల ప్రత్యేక కోర్టుకు కేసును బదిలీ చేసేలా ఆదేశాలు ఇవ్వాలని వైసీపీ నేత పిటిషన్ వేశారు.




ఎండలు ముదురుతున్నాయి. ఇప్పుడే 40 డిగ్రీలకు చేరువలో ఉన్నాం. రానున్న రెండు నెలలు దారుణంగా ఉండే పరిస్థితులు కానవస్తున్నాయి. వాతావరణశాఖ కూడా ఇదే హెచ్చరిక చేస్తోంది. పశ్చిమాసియా యుద్ధం వల్ల వాతావరణంలో వేడి పెరిగిందని కూడా ఆందోళన వస్తోంది. అయితే ఇది ఎంతవరకు నిజమన్నది పక్కన పెడితే ఎండలు మాత్రం ముదురుతున్నాయి. ఇప్పటికే వేసవి మొదలు కావడంతో దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాల్లో తాగునీటి కొరత తీవ్రమైంది. 2030 నాటికి దేశంలోని 21 ప్రధాన నగరాల్లో భూగర్భ జలాలు పూర్తిగా అడుగంటే ప్రమాదం వుందని గణాంకాలు చెబుతున్నాయి. పర్యావరణ విధ్వంసం కూడా దీనికి ప్రధాన కారణం. మనం భూగర్భ జలాలను, నీటి వనరులను కోల్పోవడమే కాదు, ఉన్న నీటిని కూడా విషపూరితం చేస్తున్నామని అనేక నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. స్వచ్ఛమైన నీరు అందించడం ప్రభుత్వాల బాధ్యత. ప్రజల ప్రాథమిక హక్కులను కూడా కాపాడలేని పరిస్థితిలో ప్రభుత్వాలున్నాయి. దేశంలో ఏటా 3.77 కోట్ల మంది కలుషిత నీటి వల్ల వ్యాధుల బారిన పడుతున్నారు. డయేరియా వంటి వ్యాధులతో ప్రాణాలు కోల్పోతున్నారు.

# పలువురు మహిళలకు ఉచిత బస్సు టికెట్ అందించిన కలెక్టర్

**- కలెక్టర్ గరిమ అగ్రవాల్**
**- మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణంతో రాష్ట్రంలో 10 వేల కోట్లు మహిళలు చార్జీలు ఆదా చేసిన సందర్భంగా వేడుకలు**
**- ఉచిత బస్సు ప్రయాణం సద్వినియోగం చేసుకుంటున్న మహిళలకు బహుమతుల అందజేత**



మేకార్తి దినపత్రిక,మార్చి- 31 రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి

ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణంతో మహిళల భద్రతకు భరోసా ఇస్తుందని, ఆర్థిక స్వావలంబనకు ఉపయోగ పడుతుందని కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు.ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించి రెండేండ్లకుపైగా పూర్తి అయి 290 కోట్ల ప్రయాణాలు మహిళలు చేయగా, రూ.10 వేల కోట్లు ఆదా చేసిన సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ వద్ద ఆర్టీసీ అధికారులు, జిల్లా సంక్షేమ శాఖ అధికారుల ఆధ్వర్యంలో మంగళవారం వేడుకలు నిర్వహించగా, కలెక్టర్ గరిమ అగ్రవాల్ ముఖ్య అతిథిగా హాజరై పలువురు మహిళలకు ఉచిత బస్ టికెట్ అందజేసి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఉచిత బస్సు ప్రయాణం సద్వినియోగం చేసుకుంటున్న మహిళలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆర్టీసీ బస్సుల సేవలు నిత్యం వినియోగించుకుంటున్న పలువురు మహిళలు తమ అభిప్రాయాలు వెల్లడించారు.కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం పథకాలు అమలు చేస్తుందని వివరించారు. మహిళల ఆర్థిక స్వావలంబనతో రాష్ట్రం అభివృద్ధి చెందుతుందనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం అన్ని పథకాలు, సంక్షేమ ఫలాలు వారి పేరిట, వారికి ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన రెండో రోజు డిసెంబర్ 9వ తేదీ 2023 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తుందని తెలిపారు. మహిళలు ఉచిత బస్సు ప్రయాణం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఉచిత బస్సు ప్రయాణంతో ప్రైవేట్ ఉద్యోగాలు, ప్రభుత్వ ఉద్యోగాలు చేసే మహిళలు డబ్బులు ఆదా చేసుకొని, వాటిని పిల్లల చదువు, స్వయం ఉపాధి, పొదుపు వైపు మళ్లిస్తున్నారని తెలిపారు. మహిళల ఆర్థిక ప్రగతికి ఈ పథకం దోహదం చేస్తుందని, బస్సుల్లో మహిళల భద్రతకు భరోసా ఇస్తుందని పేర్కొన్నారు.పలు ప్రభుత్వ పథకాలు మహిళల పేరిట రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు వారి పేరిట ఇస్తున్నామని వివరించారు. ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీ చేశామని తెలిపారు. చీరలు మన సంస్కృతికి నిదర్శనమని వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పన, మరమ్మతు పనులు అమ్మ ఆదర్శ పాఠశాల కింద మహిళా సంఘాలకు అందించామని తెలిపారు. స్కూల్ యూనిఫాం వారితో కుట్టించామని పేర్కొన్నారు.సంఘాల్లోని మహిళలకు రుణ బీమా, ప్రమాద బీమా అమలు చేస్తుందని వెల్లడించారు. బ్యాంక్ లింకేజ్ రుణాలు, వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామని కలెక్టర్ వివరించారు. మహిళలు ఆకాశమే హద్దుగా ముందుకు వెళ్లాలని పిలుపు నిచ్చారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని, ఆర్థికంగా ఎదగాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో డీఆర్డీఓ గీత, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, సిరిసిల్ల, వేములవాడ ఆర్టీసీ డీఎంలు ప్రకాశరావు, శ్రీనివాస్, మెప్మా ఏవో మీర్జా ఫసహత్ అలీ బేగ్, తహసీల్దార్ మహేష్ కుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 7 చలో ముంబాయి.

**ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు, పద్మశ్రీ గ్రహీత శ్రీ మందకృష్ణ మాదిగ అన్న గారు పిలుపుమేరకు.**



మెకార్తి దినపత్రిక మర్చి 31 అక్బర్పేట్.భూంపల్లి మండల్ రిపోర్టర్ బాస బాలకిషన్.

సిద్దిపేట జిల్లా అక్బర్ పేట్ భూంపల్లి.ఏప్రిల్ 7 తారీఖు నాడు ముంబైలో జరుగు జాతీయ సమావేశానికి గ్రామ, మండల, జిల్లా స్థాయి నాయకులు తప్పనిసరిగా హాజరుకావాలని ఈరోజు యం ఆర్ పి ఎస్ దుబ్బాక నియోజకవర్గ నాయకుల ఆధ్వర్యంలో దుబ్బాక హెడ్ క్వార్టర్లో ప్రెస్ మీట్ ద్వారా నియోజకవర్గ ఎమ్మార్పీఎస్ నాయకులకు తెలియజేయడం జరుగుతుంది ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని దుబ్బాక నియోజకవర్గం ఇంచార్జ్ ఇస్తారిగల్ల ఎల్లం మాదిగ, ఎమ్ ఆర్ పి ఎస్ దుబ్బాక మండల అధ్యక్షులు చెక్కపల్లి మహేష్ మాదిగ ఎం ఎస్ పి దుబ్బాక మండల ఉపాధ్యక్షులు జనగామ విజయ్ కుమార్ మాదిగ. భూంపల్లి మండల అధ్యక్షులు కాకికొండలు మాదిగ, భూంపల్లి మండల్ ఎమ్ ఎస్ పి అధ్యక్షులు రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు

# సీఐడీ షాక్: పాడి కౌశిక్ రెడ్డి చుట్టూ బిగుస్తోన్న ఉచ్చు

మేకార్తి దినపత్రిక మార్చి 31 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి చుట్టూ ఉచ్చు బిగుస్తోంది. కరీంనగర్ పోలీస్ కమిషనర్పై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన కేసులో ఆయనకు సీఐడీ (జ×ణ) అధికారులు నోటీసులు జారీ చేశారు. వచ్చే నెల ఏప్రిల్ 4వ తేదీన హైదరాబాద్ లోని సీఐడీ ప్రధాన కార్యాలయంలో విచారణకు హాజరు కావాలని ఆ నోటీసుల్లో పేర్కొన్నారు. వివరాల్లోకి వెళితే.. ఈ ఏడాది జనవరి 29వ తేదీన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం సమ్మక్క–సారక్క జాతర వద్ద తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. ఆ సమయంలో జరిగిన గొడవ నేపథ్యంలో, కరీంనగర్ పోలీస్ కమిషనర్ను ఉద్దేశించి కౌశిక్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేశారని పోలీసులు కేసు నమోదు చేశారు.



విధి నిర్వహణలో ఉన్న ఉన్నతాధికారి పట్ల అగౌరవంగా ప్రవర్తించారన్న ఆరోపణలు ఆయనపై ఉన్నాయి.

**సీఐడీ రంగ ప్రవేశం..**

మొదట స్థానిక పోలీసులు దర్యాప్తు చేసిన ఈ కేసును, ప్రభుత్వం తదుపరి విచారణ నిమిత్తం సీఐడీకి అప్పగించింది. ఈ క్రమంలోనే సీఐడీ అధికారులు ప్రాథమిక ఆధారాలను సేకరించి, ఎమ్మెల్యేకు నోటీసులు పంపారు. ఏప్రిల్ 4న జరిగే విచారణలో కౌశిక్ రెడ్డి వివరణ తీసుకోనున్నారు. గత కొంతకాలంగా అధికార పక్షంపై నిప్పులు చెరుగుతున్న కౌశిక్ రెడ్డికి ఈ నోటీసులు రావడం రాజకీయంగా హాట్ టాపిక్గా మారింది. ఇది కక్షపూరిత చర్య అని బీఆర్ఎస్ శ్రేణులు విమర్శిస్తుండగా, చట్టం తన పని తాను చేసుకుపోతుందని అధికార వర్గాలు పేర్కొంటున్నాయి. నోటీసులు నేపథ్యంలో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఎలా స్పందిస్తారో అన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది..

# రాజకీయ జీవితం వేరు, వ్యక్తిగత జీవితం వేరు...

మేకార్తి దినపత్రిక మార్చి 31
సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



కాంగ్రెస్ పార్టీ అధినేత సోనియమ్మ ఆరోగ్యం బాగోలేదని తెలుసుకుని వెళ్లి వారిని పరామర్శించిన భారత దేశ ప్రధాని నరేంద్ర మోదీ .ప్రపంచ దేశాలకే ఆదర్శంగా నిలిచిన నరేంద్ర మోదీ ఆలోచన విధానం వ్యక్తులు మెచ్చే విధంగా ఉంటుంది.వ్యక్తిత్వం కాపాడే విధంగా ఉంటుంది.ఏది ఏమయినప్పటికిని వారి ఔన్నత్యానికి, వారి సేవా భావానికి, వారి రాజనీతికి హ్యాట్సాఫ్ చెప్పక తప్పదు.కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం బిజెపి పార్టీ చేస్తున్న అభివృద్ధిపై, అనేక రకాల సంక్షేమ పథకాలపై ఎప్పటికప్పుడు విమర్శలు చేస్తున్నప్పటికీ వాటిని పట్టించుకోకుండా ఒక బాధ్యత గల వ్యక్తిగా పార్టీలను పక్కనపెట్టి మోదీ సోనీయమ్మ ని వెళ్లి కలవడం అనేది పరామర్శించడం అనేది ఎంతో గొప్ప విషయం.

# డ్రంకన్ డ్రైవ్ లో పట్టుబడిన 14 మంది మందు బాబులకు జరిమానాలు:సి.ఐ శ్రీనివాస్.

మేకార్తి దినపత్రిక, మార్చ్ 31 రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి

సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలలో 14 మంది మద్యం సేవించి వాహనాలు నడుపుతు పట్టుబడగా వారిని పోలీసులు ఈరోజు సిరిసిల్ల కోర్టులో హాజరుపరచగా మేజిస్ట్రేట్ జయశ్రీ గారు జరిమానాలు విధిస్తూ తీర్పు వెల్లడించినట్లు టౌన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ తెలిపారు..

విధించిన జరిమానాల వివరాలు.

1.4 మందికి ఒక్కొక్కరికి 5000. 2.4 మందికి ఒక్కొక్కరికి ?2000 3.4 మందికి ఒక్కొక్కరికి 1000 4.1 వ్యక్తికి 6000 5.1 వ్యక్తికి 1500 సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్ లో డ్రంక్ అండ్ డ్రైవ్ లోపట్టుబడిన మందు బాబులకు కౌన్సిలింగ్ నిర్వహించి వారితో ఇంకెప్పుడు మద్యం సేవించి వాహనాలు నడపమని ప్రతిజ్ఞ చేపించారు.అనంతరం సి.ఐ మాట్లాడుతూ....ప్రతి రోజు పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించాడం జరిగుతుందని,మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతు పట్టుబడిన వారికి వారి తల్లితండ్రులు లేదా కుటుంబ పెద్దల సమక్షంలో కౌన్సెల్లింగ్ ఇవ్వడం జరిగుతుందన్నారు.మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడి కేసులు నమోదు అయితే, భవిష్యత్తులో ఉద్యోగ మరియు ఉపాధి అవకాశాలపై ప్రభావం పడే అవకాశం ఉందని, పోలీస్ వెరిఫికేషన్ సమయంలో ఇబ్బందులు తలెత్తవచ్చని హెచ్చరించారు.అలాగే ట్రాఫిక్ మరియు రోడ్ భద్రత నియమ నిబంధనలను ఉల్లంఘించే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సి.ఐ గారు తెలిపారు.



# శ్రమదాన కార్యక్రమం.



మేకార్తి దినపత్రిక మార్చి 31
సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

కొమురవెల్లి మండలం రసులాబాద్ గ్రామంలో గ్రామ సర్పంచ్ పచ్చిమడ్ల అనూష స్వామి గౌడ్ మరియు పాలకవర్గం ఆధ్వర్యంలో 3వ వార్డులో శ్రమదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సుదర్శన్ మాజీ సర్పంచ్ స్వామి గౌడ్ వార్డు సభ్యులు బొద్దూర్ గ్రామ సిబ్బంది గ్రామ ప్రజలు యువకులు పాల్గొన్నారు.

# దళిత క్రైస్తవులను ఎస్సీలు కాదనడం సరికాదు

**- కుల వ్యవస్థనే రద్దు చేయాలి...**
**- జాతీయ మాలల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం....**

మేకార్తి దినపత్రిక మార్చి 31
గంభీరావుపేట మండల రిపోర్టర్

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో జాతీయ మాలల ఐక్యవేదిక రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం ఆధ్వర్యంలో మంగళవారం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం దోసల చంద్రం మాట్లాడుతూ దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా రద్దు చేయడం కాదు, కుల వ్యవస్థను రద్దు చేయండి. ఎస్సీల మత స్వేచ్ఛను హరించే 1950 రాష్ట్రపతి ఉత్తర్వులు రాజ్యాంగ విరుద్ధం మరియు వివక్షతకు ప్రతిరూపం. కుల వివక్షతను రూపుమాపడం చేతకానప్పుడు కుల వ్యవస్థను రద్దు చేయండి.ఓసి,బిసి క్రైస్తవులకు లేని నిబంధనలు ఎస్సీలకు మాత్రమే ఎందుకు సుప్రీం కోర్టు తీర్పు రాజ్యాంగంలోని ఆర్టికల్ 14, 15 మరియు25 పూర్తి విరుద్ధం 1990 లో



బౌద్ధ దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించినట్లుగానే దేశ వ్యాప్తంగా దళిత క్రైస్తవులకు కూడా ఎస్సీ హోదా ఇవ్వాలి.దళిత క్రైస్తవులు అంబేద్కర్ , నెల్సన్ మండేలా, మార్టిన్ లూథర్ కింగ్ ను స్ఫూర్తిగా తీసుకొని పోరాటం చేయాలి.ప్రార్థనలు మాత్రమే కాదు పోరాటం కూడా దళిత క్రైస్తవులు చేయాలి.దళిత క్రైస్తవులు పోరాటం చేస్తే జాతీయ మాలల ఐక్యవేదిక వారికి అండగా ఉంటుందని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి మద్దెల రాజనర్స్ మండల అధ్యక్షులు లక్కం బాబు నాయకులు శేరిపెల్లి భానుచందర్ తదితరులు పాల్గొన్నారు

# చేర్యాల మున్సిపల్ పాలక వర్గానికి జేఏసీ ధన్యవాదాలు.

**- మున్సిపల్ పాలకవర్గం బాటలో గ్రామపంచాయతీలు తీర్మానాలు చేయాలి.**
**- జేఏసీ చైర్మన్ డాక్టర్ ఆర్. పరమేశ్వర్.**

మేకార్తి దినపత్రిక మార్చి 31 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



చేర్యాల రెవెన్యూ డివిజన్ సాధన కోసం ఏకగ్రీవంగా తీర్మానం చేసినందుకు చేర్యాల మున్సిపల్ పాలకవర్గానికి జేఏసీ చైర్మన్ డాక్టర్ రామగల్ల పరమేశ్వర్ కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం జేఏసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గత 10 ఏళ్లుగా చేర్యాల ప్రాంత ప్రజలు జేఏసీగా ఏర్పడి వివిధ సందర్భాల్లో వివిధ రూపాల్లో అనేక ఉద్యమాలు నిర్వహిస్తూనే ఎప్పటికప్పుడు నాటి, నేటి ప్రభుత్వాలకు ఆకాంక్షను తెలియజేస్తున్న సందర్భంలో చేర్యాల మున్సిపాలిటీ పాలకవర్గం రెవెన్యూ డివిజన్ యొక్క ఆవశ్యకత ఆకాంక్షను గుర్తించి ఏకగ్రీవ తీర్మానం చేసినందుకు మున్సిపల్ పాలకవర్గానికి జేఏసీగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని తెలిపారు. అలాగే చేర్యాల, మద్దూరు, కొమురవెల్లి, ధూల్మిట్ట మండలాల పరిధిలో ఉన్న గ్రామపంచాయతీ పాలకవర్గాలు మున్సిపల్ బాటలో నడిచి ఏకగ్రీవంగా తీర్మానాలు చేసి ఆయా పార్టీల నాయకత్వానికి అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో జేఏసీ నాయకులు అందె అశోక్, అందె బీరయ్య, ఈరి భూమయ్య, నంగి కనకయ్య, గౌండ్ల శ్రీనివాస్, శెట్టె కర్ణాకర్, తదితరులు ఉన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

మేకార్తి దినపత్రిక మార్చి 31సిద్దిపేట జిల్లా బాస బాలకిషన్ రిపోర్టర్.

దుబ్బాక నియోజకవర్గ చేగుంట మండల కేంద్రంగా రైతు వేదిక లో సుమారు 150 కళ్యాణ లక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న చేగుంట ఎఎంసి ఛైర్మెన్ తాడేం వెంగళరావు ఈ సందర్భంగా చేగుంట గ్రామ సర్పంచ్ సంద్రుగు స్రవంతి సతీష్, చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్,వివిధ గ్రామ సర్పంచ్ లు, ఉపసర్పంచ్ లు, ఎఎంసి డైరెక్టర్లు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,మండల వివిధ పార్టీ నాయకులు,గ్రామ నాయకులు లబ్ధిదారులకు పాల్గొన్నారు



# జనగణనలో మాస్టర్ ట్రైనర్లు కీలకం

**- కలెక్టర్ గరిమ అగ్రవాల్**
**- సీఎంఎంఎస్, డిజిటల్ విధానం, హౌస్ లిస్టింగ్ ఆపరేషన్స్ పై మాస్టర్ ట్రైనర్లకు శిక్షణ**



మేకార్తి దినపత్రిక,మార్చి – 31 రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి

జనగణన – 2027 లో మాస్టర్ ట్రైనర్లు కీలకమని కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. జనగణన 2027లో భాగంగా సెన్సస్ మానిటరింగ్ మేనేజ్మెంట్ సిస్టమ్, (సీఎంఎంఎస్), డిజిటల్ విధానం, హౌస్ లిస్టింగ్ ఆపరేషన్స్ పై మాస్టర్ ట్రైనర్లకు శిక్షణ కార్యక్రమం జిల్లా సమీకృత కార్యాలయం సముదాయంలో ఈ నెల 29 నుంచి 31వ తేదీ వరకు కొనసాగుతుండగా, మంగళవారం కలెక్టర్ హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో డిజిటల్ విధానంలో జరిగే మొదటి జనగణనని వెల్లడించారు. మొదటి దశలో మే 11 వ తేదీ నుంచి జూన్ 09 వ తేదీ వరకు ఇండ్ల గణన నిర్వహిస్తారని, రెండో దశ ఫిబ్రవరి 2027 లో వ్యక్తుల వారిగా సమాచారం సేకరిస్తారని తెలిపారు. జనగణన సేకరించే వివరాలు కీలకమని స్పష్టం చేశారు. శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని బాధ్యతల నిర్వహణలో ఎంతో కీలకమని స్పష్టం చేశారు. వివరాలు పక్కాగా సేకరించి నమోదు చేయించాలని ఆదేశించారు. హౌస్ లిస్టింగ్ ఆపరేషన్స్, ఇతర అన్ని అంశాలపై డైరెక్టర్ ఆఫ్ సెన్సెస్ ఆపరేషన్ మాస్టర్ ట్రైనర్ శివ రామ కృష్ణ పూర్తి స్థాయిలో వివరించారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రతి అంశంపై తెలిపారు. శిక్షణలో జిల్లా ప్రణాళిక అధికారి శ్రీనివాసాచారి, గణాంక అధికారి సంపత్ కుమార్, మాస్టర్ ట్రైనర్లు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఉచిత కూరగాయల విత్తనాల పంపిణీ



మేకార్తి దినపత్రిక, మార్చ్ 31ముస్తాబాద్

తెర్లుమద్ది గ్రామంలో ఈరోజు సర్పంచ్ బైతి దుర్గమ్మ ఆధ్వర్యంలో ఉద్యానవన శాఖ ద్వారా 86 మంది రైతులకు ఉచితంగా కూరగాయల విత్తనాలు పంపిణీ చేశారు. వేసవి కాలంలో కూరగాయల కొరతను దృష్టిలో ఉంచుకొని రైతు సోదరులకు టమాటా, బెండకాయ, మిర్చి, తోటకూర, పాలకూర విత్తనాలను అందజేశారు.

ఈ కార్యక్రమంలో ఉద్యానవన శాఖ అధికారి గోవర్ధన్, వ్యవసాయ శాఖ అధికారి అనూష, ాజుూ నరేష్, గ్రామ కార్యదర్శి సౌజన్యతో పాటు వార్డు సభ్యులు బద్ధ రాములు, చిర్రం మహేష్, నీతేట్ల రూప, కొమ్మోట రాజు, అంతడుపుల మంజుల దేవయ్య, కొమ్మోట రాజలింగయ్య, కొండం విష్ణు, జంపెల్లి తిరుపతి, గోక దివ్య స్వామి, మామిండ్ల కనకవ్వ శ్రీనివాస్ పాల్గొన్నారు. గ్రామానికి చెందిన కూరగాయల రైతులు కూడా పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. వేసవి కాలంలో రైతులకు ఉపయోగపడేలా విత్తనాలు పంపిణీ చేసినందుకు సర్పంచ్ బైతి దుర్గమ్మను రైతులు అభినందించారు.

# సిరిసిల్ల జిల్లాలో బిఆర్ఎస్ పార్టీకి ఎదురుదెబ్బ





**- తెలంగాణ జాగృతి లోకి... కూర సురేష్ పటేల్**

మేకార్తి దినపత్రిక మార్చి 31 గంభీరావుపేట మండల రిపోర్టర్

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలానికి చెందిన బిఆర్ఎస్ నాయకుడు, రాష్ట్ర మున్నూరు కాపు ఆర్గనైజింగ్ సెక్రటరీ గా పని చేస్తున్న ప్రస్తుత బిఆర్ఎస్ నాయకుడు కూర సురేష్ పటేల్, మంగళవారం హైదరాబాదులో జాగృతి అధ్యక్షురాలు కవిత ఆధ్వర్యంలో కండువా కప్పి సాదరంగా ఆహ్వానించి శుభాకాంక్షలు తెలిపారు వీరితోపాటు, ఎర్ర నర్సయ్య, రంగారావు, ఉన్నారు,కూర సురేష్ పటేల్ మాట్లాడుతూ బీసీ సామాజిక వర్గం అభివృద్ధి ముఖ్యమని, తెలంగాణ జాగృతి వల్ల అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. బిఆర్ఎస్ విడిచిన కీలక నేత.. మున్నూరు కాపు సామాజిక వర్గం నేత. 2001తెలంగాణ పోరాటం నుండి తెలంగాణ ఉద్యమకారుడు బీసీ మున్నూరు కాపు సామాజిక వర్గానికి చెందిన ముద్దుబిడ్డ, బి ఆర్ ఎస్ పార్టీని వీడడం.. చర్చనీయంగా మారిపోయింది.. ప్రస్తుతం రాష్ట్ర మున్నూరుకాపు ఆర్గనైజింగ్ సెక్రటరీగా పనిచేస్తున్న ముఖ్య నాయకుడు మండలంలో అత్యధిక జనాభా గలిగిన మున్నూరుకాపు సామాజిక వర్గం నేత రాష్ట్రంలో ప్రముఖులు మంత్రులు ఎమ్మెల్యేలు జిల్లా నాయకులు ప్రజాప్రతినిధు లతో పాటు మంచి పట్టున నాయకుడు ఇప్పుడు జన జాగృతి పార్టీలోకి చేరడం బి ఆర్ ఎస్ కు పెద్ద ఎదురు దెబ్బ అని చెప్పుకోవచ్చు, సామాజిక వర్గం న్యాయం జరుగుతలేదని తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఉద్యమం నుండి ఇప్పటివరకు 2001 నుండి 2026 వరకు పార్టీలో కీలకంగా పని చేసినప్పటికీ బీసీ సామాజిక వర్గానికి అందులో మున్నూరు కాపు సామాజిక వర్గానికి గుర్తింపు రాలేదని, దానికి తోడు ఒక పార్టీ కార్యకర్త ఎన్ని సంవత్సరాలు పని చేసినప్పటికీ ఒక ఎమ్మెల్యే ను నేరుగా కలవకపోవడం సమస్య చెప్పుకోలేని పరిస్థితిలో ఉన్న ఎంతోమంది ఉన్నారని, సరియైన గుర్తింపు లేక పార్టీ వీడినట్టు సమాచారం.

# కళ్యాణ లక్ష్మీ కార్యక్రమం చేగుంట



మేకార్తి దినపత్రిక మార్చి 31సిద్దిపేట జిల్లా బాస బాలకిషన్ రిపోర్టర్.

దుబ్బాక నియోజకవర్గ చేగుంట మండల కేంద్రంగా రైతు వేదిక లో సుమారు 150 కళ్యాణ లక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న చేగుంట ఎఎంసి ఛైర్మెన్ తాడేం వెంగళరావు ఈ సందర్భంగా చేగుంట గ్రామ సర్పంచ్ సంద్రుగు స్రవంతి సతీష్, చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్,వివిధ గ్రామ సర్పంచ్ లు, ఉపసర్పంచ్ లు, ఎఎంసి డైరెక్టర్లు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,మండల వివిధ పార్టీ నాయకులు,గ్రామ నాయకులు లబ్ధిదారులకు పాల్గొన్నారు


# పదవి విరమణ పొందిన ఏఎస్ఐ కొమురయ్యకు ఘన సన్మానం

**- శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలి జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే.**



1985 సంవత్సరంలో పోలీస్ శాఖలో కానిస్టేబుల్‌గా నియమితులై, 41 సంవత్సరాలపాటు అంకితభావంతో సేవలందించిన కొమురయ్య గారు, కానిస్టేబుల్ స్థాయి నుండి ఏ.ఎస్.ఐ పదోన్నతిని పొంది సమర్థవంతంగా విధులు నిర్వహించారు. ప్రస్తుతం బోయినపల్లి పోలీస్ స్టేషన్‌లో సేవలందిస్తూ పదవీ విరమణ పొందుతున్న సందర్భంగా, జిల్లా పోలీస్ కార్యాలయంలో వారి కుటుంబ సభ్యుల సమక్షంలో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే గారు కొమురయ్య గారికి జ్ఞాపిక అందజేసి,వారి దీర్ఘకాల సేవలను ప్రశంసిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. సుదీర్ఘ కాలం పాటు పోలీస్ శాఖలో మీరు అందించిన సేవలు మిగతా వారికి స్ఫూర్తిదాయకం అని,ప్రజలను పోలీసులు సక్రమంగా విధులను నిర్వర్తించడానికి కుటుంబ సభ్యుల ప్రోత్సాహం ఎంతగానో ఉంటుందని వారి తోడ్పాటు వల్లనే విధులను నిర్వర్తించి ఉన్నత స్థానాలకు ఎదగగలరని తెలియజేశారు. పదవి విరమణ చేసిన మీరు ఇకపై కుటుంబ సభ్యులతో తమ శేష జీవితాన్ని ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఆనందంగా గడపాలని, తమ ఆరోగ్యాల పట్ల తగు జాగ్రత్తలను తీసుకోవాలని కోరారు. ఎటువంటి అవసరం ఉన్న పోలీసు వ్యవస్థ ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య,వేములవాడ రూరల్ సి.ఐ శ్రీనివాస్, కోమురయ్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# అజీమ్ ప్రేమ్జీ ఆధ్వర్యంలో డిగ్రీ విద్యార్థులకు వెబినార్



మేకార్తి దినపత్రిక మార్చి 31 గంభీరావుపేట మండల రిపోర్టర్

రాజన్న సిరిసిల్ల జిల్లాగంభీరావుపేట ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాలలో కెరీర్ గైడ్ అండ్ సెల్ కన్వీనర్ డాక్టర్ శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ ప్రొఫెసర్ వి విజయలక్ష్మి అధ్యక్షతన అజీమ్ ప్రేమ్జీ సంస్థ నుండి విద్యార్థులకు వెబినార్ ను నిర్వహించడం జరిగింది. ఈ వెబినార్ ను ఉద్దేశించి ప్రిన్సిపల్ గారు మాట్లాడుతూ చురుకైన విద్యార్థులకు ఇది చాలా చక్కటి అవకాశం అని, అజీమ్ ప్రేమ్ జీ ఇంటెన్షిప్ల లు పొందవచ్చుని, ఉన్నత ఉద్యోగాలకు చక్కని అవకాశం అని తెలిపారు. ఈ వెబ్ నార్కు రిసోర్స్ పర్సన్స్ గా జూహి త్యాగీ అసిస్టెంట్ ప్రొఫెసర్,శశిధర్ అసిస్టెంట్ ప్రొఫెసర్, చంద్రకాంత్ అసిస్టెంట్ ప్రొఫెసర్ లు అజీమ్ ప్రేమించిలో ప్రేమ్జీలో అజీమ్ ప్రేమ్ జీ యూనివర్సిటీ లో ఉన్నటువంటి వివిధ కోర్సుల గురించి విద్యార్థులకు క్షుణ్ణంగా వివరించారు. డిగ్రీ ఫైనల్ ఇయర్ విద్యార్థులు తమకు ఉన్నటువంటి సందేహాలను అజీమ్ ప్రేమ్జి యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ల ద్వారా నివృత్తి చేసుకున్నారు. మెరిట్ విద్యార్థులకు ఇంటెన్షిప్ కార్యక్రమం గురించి అజీమ్ ప్రేమ్ జీ యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ లు క్షుణ్ణంగా వివరించారు ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ ఎం ప్రభాకర్, డాక్టర్ వై ఆంజనేయులు, పాక ధర్మపురి, డాక్టర్ ఆదివిష్ణు, వాణి, డాక్టర్ కె వి బిక్షమయ్య, మనోహర్, సుచరణ్, తదితర అధ్యాపక అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు

# ముఖ్య మంత్రి సహాయనిది చెక్కుల పంపిణీ దుబ్బాక.



మేకార్తి దినపత్రిక మార్చి 31 సిద్దిపేట జిల్లా ఇంచార్జ్ పాపని స్వామి ప్రతినిధి.

సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం లో రూ. 8 లక్షల 43,000/- పైగా ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ.దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు, దుబ్బాక వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొంగరి రవి చేతుల మీదుగా అందజేత సిద్దిపేట జిల్లా దుబ్బాక మండల పరిధిలో వివిధ ఆనారోగ్య సమస్యలతో బాధపడుతూ చికిత్స చేయించుకునేందుకు ఆర్థిక స్థోమత సహకరించని స్థితిలో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి సాయం కోసం దరఖాస్తు చేసుకున్న పలువురికి ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి గారి చొరవతో మొత్తం 24 మందికి రూ.8 లక్షల 43,000/-రూపాయల పైగా ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను దుబ్బాక చెరుకు శ్రీనివాస్ రెడ్డి కార్యాలయంలో లబ్దిదారులకు చెక్కులను అందజేశారు. సాయం కోసం దరఖాస్తులు వచ్చిన వెంటనే చెరుకు శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ తీసుకుని త్వరితగతిన సాయం అందే ఏర్పాటు చేసినట్టు ఈ సందర్భంగా తెలిపారు..ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు అనంతుల శ్రీనివాస్,దుబ్బాక మున్సిపాలిటీ ఉపాధ్యక్షులు దుబ్బాక పరశు రాములు,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మెట్ల సంజీవ్, మట్ట కిషన్ రెడ్డి, ఆకుల భరత్, మాజీ ఆత్మ కమిటీ డైరెక్టర్ శ్రీరామ్ నరేందర్, సీనియర్ నాయకులు సత్తు శ్రీనివాస్ రెడ్డి, కీసర శ్రీనివాస్, 17 వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కంచర్ల శివకుమార్, ఐరేని సాయి తేజ గౌడ్, మల్లుగారి రామచంద్ర రెడ్డి, కొత్త మహిపాల్ రెడ్డి, జింక కనకయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో తుళ్లూరులో క్యాన్సర్ ఆస్పత్రి నిర్మాణం: బాలకృష్ణ

క్యాన్సర్ చికిత్స అందరికీ అందుబాటులో ఉంచాలనేదే తమ లక్ష్యమని బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆస్పత్రి ఛైర్మన్, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ అన్నారు. ఆస్పత్రిలో అడ్వాన్స్ అల్ట్రాసౌండ్ సహా పలు పరికరాలు, అంబులెన్స్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడారు. "బీడీఎల్ సీఎస్ఆర్ కార్యక్రమంలో భాగంగా అల్ట్రాసౌండ్ స్కానింగ్ యంత్రాన్ని ఆస్పత్రికి విరాళంగా ఇచ్చారు.

# బారి వడగళ్ల వర్షసూచన.



మేకార్తి దినపత్రిక మార్చి 31సిద్దిపేట జిల్లా ఇంచార్జ్ పాపని స్వామి ప్రతినిధి.

సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం వడగల్లా వర్షాలు తెలంగాణలోని బారి వర్ష సూచన హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది రేపు ఉదయం 8.30 గంటలలోపు ఆదిలాబాద్ ఆసిఫాబాద్ నిజామాబాద్ మెదక్ కామారెడ్డి సిద్దిపేట సంగారెడ్డి జిల్లాలోని వడగళ్ల వానలు పడే చాన్స్ ఉందంటూ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది బారీగా విదురుగాలులు విస్తాయని పేర్కొంది మిగతా జిల్లాలో అక్కడక్కడ ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు పడొచ్చని వెల్లడించింది.

# కరపత్రం ఆవిష్కరించిన డాక్టర్ పిడమర్తి రవి.



మేకార్తి దినపత్రిక మార్చి 31సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

ఏప్రిల్ 14 అంబేద్కర్ జయంతి సందర్భంగా బ్లూ గ్రీన్ బ్లాక్ కవాత్ సభ సందర్భంగా జనగామ లో అంబేద్కర్ చౌరస్తా వద్ద కరపత్రం ఆవిష్కరించిన డాక్టర్ పిడమర్తి రవి. ఈ కార్యక్రమంలో దేవురుపుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నల్ల శ్రీరాములు, మాజీ సర్పంచి మిద్దపాక సిద్దులు, జేరిపోతుల పరశురాములు, దూడల శ్రీధర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

## పదవి విరమణ చేసిన పోలీసు అధికారులకు కమిషనర్ ఆఫ్ పోలీస్ కార్యాలయంలో వీడ్కోలు కార్యక్రమం



మేకార్తి దినపత్రిక మార్చి 31సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

సిద్దిపేట్ కమీషనరేట్ పరిధిలో సుదీర్ఘంగా విధులు నిర్వహిస్తూ పదవీ విరమణ పొందిన పోలీస్ అధికారులు. 1) సింగీతం శంకర్ రావు , అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, బెజ్జంకి పోలీస్ స్టేషన్ , ఉద్యోగ ప్రస్థానం కానిస్టేబుల్, హెడ్ కానిస్టేబుల్, ఏఎస్ఐ వరకు అంచలంచలుగా పదవోన్నతి పొంది పనిచేయడం జరిగింది. 2) చాడ శ్రీనివాస్ , సిద్ధిపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్,ఉద్యోగ ప్రస్థానం కానిస్టేబుల్, హెడ్ కానిస్టేబుల్ వరకు అంచలంచలుగా పదవోన్నతి పొంది పనిచేయడం జరిగింది. పదవీ విరమణ పొందిన పోలీస్ అధికారులను పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్,ఐపిఎస్ అభినందించి, సన్మాన పత్రం మెమొంటో అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. పోలీస్ శాఖలో సుదీర్ఘంగా సర్వస్ పూర్తి చేసుకుని పదవీ విరమణ చేయడం జరుగుతుంది. ఉద్యోగ నిర్వహణలో అంకిత భావంతో పనిచేసి అందరి మన్ననలను పొందినారని శుభాకాంక్షలు తెలియజేశారు. సిద్దిపేట పోలీస్ విభాగంలో సుధీర్ఘకాంగా విధులు నిర్వహించి పదవీవిరమణ చేసిన సిబ్బంది సేవను మరువమని, పదవీవిరమణ చేసిన మీరు పోలీస్ కుటుంబంలో ఎలాంటి సమస్య వచ్చిన సిపి ని సంప్రదించవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ (అడ్మిన్ , ) కుశాల్కర్ , రాష్ట్ర పోలీస్ సంఘం ఉపాధ్యక్షులు రవీందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం చేసిన కానిస్టేబుల్ చంద్రశేఖర్.

మేకార్తి దినపత్రిక మార్చి 31 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.




మానవతా దృక్పథంతో సిద్దిపేట వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌కు చెందిన కానిస్టేబుల్ చంద్ర శేఖర్ ఒక ప్రాణాన్ని కాపాడి ఆదర్శంగా నిలిచారు. సిద్దిపేటలోని ప్రభుత్వ జనరల్ హాస్పిటల్‌లో మేడారం ప్రాంతానికి చెందిన ఒక రోగికి అత్యవసర చికిత్స నిమిత్తం 'ఓ పాజిటివ్' రక్తం అవసరమని తెలిసింది. సమాచారం అందుకున్న వెంటనే, కానిస్టేబుల్ చంద్ర శేఖర్ ఎటువంటి ఆలస్యం చేయకుండా సిద్దిపేట ప్రభుత్వ రక్తనిధి కేంద్రానికి చేరుకున్నారు. సమయస్ఫూర్తితో వ్యవహరించి, అవసరమైన రక్తాన్ని దానం చేసి వ్యక్తి ప్రాణాలను కాపాడడంలో తనవంతు కృషి చేశారు. అత్యవసర సమయంలో పోలీసు శాఖకు చెందిన సిబ్బంది ఇలా ప్రజలకు అండగా నిలవడంపై స్థానికులు, రోగి బంధువులు చంద్ర శేఖర్ ని అభినందించారు.

# గంజాయి కేసులలో నిందితుడిపై పీడీయాక్ట్ నమోదు చేసిన బూర్గంపాడు పోలీసులు

మేకార్తి దినపత్రిక

బూర్గంపాడు మండలం సారపాక గ్రామానికి చెందిన షేక్.మున్వర్ ూా/శీ.షఫీ గంజాయి అక్రమ రవాణా చేస్తున్నందుకు 2024,2025 సంవత్సరాలలో బూర్గంపాడు పోలీస్ స్టేషన్ నందు రెండు (02) కేసులు,2024 లో లక్ష్మీదేవిపల్లి పోలీస్ స్టేషన్ నందు (01) కేసు, 2024లో ఏడుళ్ల బయ్యారం పోలీస్ స్టేషన్లో (01) కేసు నమోదు చేయడం జరిగింది. చివరిగా 2025 ఏప్రిల్ నెలలో దుండిగల్ పిఎస్ లో 98 కేజీల గంజాయిని సరఫరా చేస్తూ దొరకగాఅక్కడ కూడా కేసు నమోదు చేయడం జరిగింది. ఈ ఐదు కేసులలో షేక్.మున్వర్ మొత్తం 287 కేజీల గంజాయిను సరఫరా చేస్తూ



అక్రమార్జనకు పాల్పడుతున్నందున అతనిపై పిట్ ఎన్ డి పి ఎస్ యాక్ట్ (పీడియాక్ట్) కొరకు పాల్వంచ డిఎస్పీ ఆర్ సతీష్ కుమార్ సూచనలతో సీఐ కే .సతీష్ ప్రతిపాదించగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పర్యవేక్షణలో ప్రతిపాదిత ఆధారాలను క్షుణ్ణంగా పరిశీలించి సీఐడి అడిషనల్ డీజిపి చారు సిన్హా ఐపిఎస్ 16.02.2026 నాడు డిటెన్షన్ ఆర్డర్ (నిర్భంద ఉత్తర్వులు) ను జారీ చేయగా 18.02.2026 నాడు డిటెన్షన్ ఆర్డర్ ప్రతులను షేక్.మున్వర్ కు అందజేసి చేసి అతనిని చర్లపల్లి సెంట్రల్ జైలుకు తరలించడం జరిగింది. 17.03.2026 తేదీన అడ్వైజరీ బోర్డు (సలహా మండలి) షేక్.మున్వర్ పై వచ్చిన నిర్భంద ఉత్తర్వులపై విచారణ జరిపి భౌతిక,సాంకేతిక ఆధారాలను పరిశీలించి, ( యాక్ట్) యాక్ట్ ను సమర్థిస్తూ సంవత్సర కాలం చర్లపల్లి జైల్లో నిర్బంధించాలని ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. ప్రస్తుత సమాజంలో ప్రజల ఆరోగ్యమే ముఖ్యమని,ప్రజల ఆరోగ్యంపై తీవ్ర దుష్ప్రభావాన్ని చూపించే గంజాయి లాంటి మాదక ద్రవ్యాలను సేవించినా,సరఫరా(రవాణా) చేయడం లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని,వారిపై ఉన్నతాధికారుల ఆదేశాలతో పీడియాక్ట్ లను నమోదు చేయడం జరుగుతుందని సీఐ సతీష్ తెలిపారు. అంతేకాకుండా పట్టుబడిన నిందితులు గంజాయి అక్రమ రవాణా ద్వారా సంపాదించిన ఆస్తులను కూడా కోర్టు ఉత్తర్వులతో జప్తు చేయడం జరుగుతుందని తెలియజేశారు.

# అత్యవసర సమయంలో రక్తదానం చేసిన నవీన్ రెడ్డి..

**–జిల్లా రక్తదాతల సేవా సమితి నిర్వాహకులు బోనగిరి శివకుమార్ ముదాం శ్రీధర్ పటేల్**

మేకార్తి దినపత్రిక

కామారెడ్డి పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చిన్నమల్లారెడ్డి గ్రామానికి చెందిన జ్యోతి అనే పేషంట్ కి ఏ నెగెటివ్ రక్తం అవసరం కావడంతో పేషంట్ కుటుంబసభ్యులు కామారెడ్డి జిల్లా రక్తదాతల సేవా సమితి నిర్వాహకులను సంప్రదించడంతో ఒక్క ఫోన్ కాల్ తో వెంటనే స్పందించిన రాజంపేట్ మండలకేంద్రానికి చెందిన నవీన్ రెడ్డి ఒక ప్రాణాన్ని కాపాడాలనే ఉద్దేశంతో వెంటనే వచ్చి రక్తం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సేవా సమితి నిర్వాహకులు ముదాం శ్రీధర్ పటేల్ మాట్లాడుతూ. రక్తం దానం చేస్తే మళ్లీ రక్తం వస్తుంది కానీ, రక్తం అందక పోయిన ప్రాణం తిరిగి రాదు. మనం చేసే రక్తదానం వలన వెలకట్టలేని విలువైన ప్రాణం రక్షించబడుతుంది యువత మానవత్వంతో స్వచ్ఛంద



రక్తదానానికి ముందుకు వచ్చి ప్రాణదాతలు కావాలని తెలుపడం జరిగింది. ఈ సందర్భంగా ఒక్క ఫోన్ కాల్ చేయగానే వచ్చి రక్తదానం చేసిన నవీన్ రెడ్డి కి జిల్లా రక్తధాతల సేవా సమితి నిర్వాహకులు బోనగిరి శివకుమార్, ముదాం శ్రీధర్ పటేల్ కృతజ్ఞతలు తెలిపారు . ఈ కార్యక్రమంలో పేషంట్ కుటుంబసభ్యులు, కెబిఎస్ బ్లడ్ సెంటర్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# సిర్సపల్లి - హుజురాబాద్ సరిహద్దు డంప్ యార్డ్ నిలిపివేత తీర్మానం

మేకార్తి దినపత్రిక

సిర్సపల్లి హుజురాబాద్ సరిహద్దులో ప్రతిపాదిత డంప్ యార్డ్ నిర్మాణంపై ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతున్న నేపథ్యంలో మున్సిపల్ సాధారణ సమావేశంలో కీలక నిర్ణయం తీసుకున్నారు. ప్రజల ఆరోగ్యం, పర్యావరణ భద్రతకు ముప్పుగా మారే ఈ ప్రాజెక్టును తక్షణం నిలిపివేయాలని సభ్యులు గట్టిగా



పట్టుబట్టారు. సమావేశంలో డంప్ యార్డ్ నిర్మాణాన్ని అడ్డుకోవాలనే అంశాన్ని తొలి తీర్మానంగా ప్రవేశపెట్టగా, చైర్మన్, వైస్ చైర్మన్‌తో పాటు కౌన్సిలర్లు ఏకగ్రీవంగా మద్దతు తెలిపారు. దీంతో డంప్ యార్డ్ నిర్మాణాన్ని నిలిపివేయాలని అధికారికంగా తీర్మానం ఆమోదించారు. ప్రజల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం, పర్యావరణ కాలుష్యం, భవిష్యత్ తరాల సంక్షేమం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకొని ఈ నిర్ణయం తీసుకున్నట్లు సభ్యులు తెలిపారు. ప్రజాభిప్రాయాన్ని గౌరవిస్తూ మున్సిపల్ మండలి ఈ నిర్ణయం తీసుకోవడం విశేషంగా భావిస్తున్నారు. ఈ తీర్మానం పట్ల హుజురాబాద్ ప్రాంత ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తూ, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఆరవ తరగతి విద్యార్థినికి ఆర్టీసీ ఉద్యోగం ఉందన్న కారణంతో.... రేషన్ కట్

**– సాంకేతిక లోపం వల్ల జరిగే ఉంటుందని తెలిపిన అధికారులు**

మేకార్తి దినపత్రిక

నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గంలో రేషన్ కార్డుల ఎరువేతలు అధికారుల అత్యుత్సాహం సామాన్యులకు శాపంగా మారింది. వరాల్లోకి వెళితే అచ్చంపేట మండలం ఘనపూర్ గ్రామానికి చెందిన బొడ్డుపల్లి మల్లేష్, లిఖిత బియ్యం కోసం రేషన్ షాప్ కి వెళ్లగా కార్డు రద్దయిందని తెలిసింది. రద్దవడానికి కారణమేంటని విచారించగా ఇంట్లోని ఆరవ తరగతి విద్యార్థినికి ఆర్టీసీ ఉద్యోగం ఉందానే నేపంతో కార్డును తొలగించారు. ఆరవ తరగతి చదివే విద్యార్థినికి ఉద్యోగం



ఎలా సాధ్యమని ఆయన వాపోతున్నాడు. రద్దవడానికి సాంకేతిక లోపం అని అధికారులు చెప్పారు. అధికారుల నిర్లక్ష్యం వల్లే తన కార్డు రద్దు అయిందని అధికారులు స్పందించి తన రేషన్ కార్డు వెంటనే పునరుద్ధరించాలని ఆయన కోరారు. ఇందుకు కారణమైన బాధ్యులపై కఠిన చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

# ఐనవోలు మండల నూతన కమిటీ ఎంపికపై సమావేశం

**– డీసీసీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి**

మేకార్తి దినపత్రిక

హనుమకొండ డీసీసీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ఆధ్వర్యంలో ఐనవోలు మండల నూతన కమిటీల ఎంపికపై అబ్బర్వర్లతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది హనుమకొండ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతమే లక్ష్యం – ఐనవోలు మండల నూతన కమిటీల ఎంపికపై కసరత్తు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ ) ఆదేశాల మేరకు, హనుమకొండ జిల్లా వ్యాప్తంగా పార్టీని క్షేత్రస్థాయి నుంచి పటిష్టం చేసేందుకు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి శ్రీకారం చుట్టారు. ఈ ప్రక్రియలో భాగంగా పాత కమిటీలను రద్దు చేసి, పారదర్శకంగా నూతన కమిటీలను ఎన్నుకునేందుకు నియమించబడిన అబ్బర్వర్లు కుందూర్ వెంకట్ రెడ్డి, పింగిలి వెంకట్ రెడ్డి, బిల్లా ఉదయ్ రెడ్డి, మదన్ గౌడ్, పి. సారంగపాణితో కలిసి సోమవారం వర్ధన్నపేట నియోజకవర్గం, ఐనవోలు మండల నాయకులతో మ్యాంగో ఫార్మ్ స్టే రిసార్ట్, ఐనవోలులో స్థానిక శాసనసభ్యులు కె.ఆర్.నాగరాజు ప్రస్తుతం అసెంబ్లీ సమావేశాలలో బిజీగా ఉన్న నేపథ్యంలో, వారి సూచనల మేరకు మరియు వారికి పూర్తి సమాచారం అందించి ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. పార్టీ పటిష్టత కోసం ఐనవోలు మండల స్థాయి కమిటీలను పారదర్శకంగా, క్రియాశీలక కార్యకర్తలతో భర్తీ చేయడంపై అబ్బర్వర్లతో కలిసి లోతుగా చర్చించి



ఆశావాహుళ నుండి మండల కమిటీకి 51 దరఖాస్తులను స్వీకరించారు. ఈ సమావేశంలో జిల్లా, రాష్ట్ర స్థాయి నాయకులు, మండల ముఖ్య నేతలు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అమ్మకు అక్షరమాల కార్యక్రమం



మేకార్తి దినపత్రిక

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన " అమ్మకు అక్షరమాల" కార్యక్రమంలో భాగంగా అశ్వరావుపేట మండలం కొత్త మామిళ్ల వారి గూడెం. గ్రామపంచాయతీ పరిధిలో. పాత మామిళ్ల వారి గూడెం. కోర్సగూడెం ఉసర్లగూడెం. బోరేలగుట్ట కేంద్రంలో నిర్వహించిన ప్రత్యేక పరీక్షలను అశ్వరావుపేట ఏ పి యం దేవామణి గారు క్షేత్రస్థాయిలో సందర్శించి, పరిశీలించారు.అక్షరాస్యత శాతాన్ని పెంచే లక్ష్యంతో ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ పరీక్షా కేంద్రాన్ని అశ్వరావుపేట ఏపిఎం దేవమణి సందర్శించి, పరీక్షలు జరుగుతున్న తీరును మామిళ్ల వారి గూడెం గ్రామ దీపిక ను బుజ్జిని అడిగి తెలుసుకున్నారు. అమ్మకు అక్షరమాల కార్యక్రమం ద్వారా చదువు లేని పెద్దలకు 15 సంవత్సరాలు వయసు పైబడిన వారు ముఖ్యముగా మహిళలు గ్రామీణ మరియు వెనుకబడిన వర్గాలు వారికి చదువు నేర్పించే సమాజంలో వారు స్వయం సమర్థులుగా ఏ దగటానికి సహాయం చేయడమే ప్రధాన ఉద్దేశం :చదువు వల్ల ప్రయోజనాలు: సంతకము చేయటము పుస్తకాలు చదవగలటం రోజువారి లెక్కలు చేసుకోవడం.ఇతరులు నుండి మోసపోకుండా ఉండటానికి చదివే ఆధారం చదువుకోవడానికి వయసుతో సంబంధం లేదని, అక్షరాస్యత సాధించడం ద్వారానే తెలివితేటలు లోకజ్ఞానం మహిళా సాధికారత సాధ్యమవుతుందని పరీక్ష రాస్తున్న తల్లులను వయోజనులను మహిళలు ఏపిఎం అభినందించారు. ప్రతి ఇంటా ఒక చదువుకున్న తల్లి ఉండాలనే సంకల్పంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తోందని .పరీక్షా కేంద్రంలో తల్లులకు వయోజనులకు వృద్ధులకు . విద్య పరీక్ష నిర్వహించారు ?"అక్షరం అనేది ఒక ఆయుధం. మన తల్లులు అక్షరాస్యులుగా మారడం వల్ల రాబోయే భవ్య తరాలకు మెరుగైన భవిష్యత్తు అందుతుంది తల్లిదండ్రుల చదువుకొని ఉంటే ఆ కుటుంబం కాక గ్రామం బాగుపడుద్ది వారి పిల్లలు చదువు పట్ల అభివృద్ధి చెందుతారు ఆమె తెలియజేశారు ఈ కార్యక్రమంలో మామిళ్ళ వారి గూడెం గ్రామ దీపిక (వి ఓ ఏ ) పెదపూడి. బుజ్జి వెలుగు కోఆర్డినేటర్ (సిసి) సత్యనారాయణ వయోజన విద్యార్థులు వృద్ధులు మహిళలు తల్లులు పాల్గొన్నారు

# ఉప్పునుంతల యువకుడిని సన్మానించిన సర్వీస్ నౌ ప్రతినిధులు

**యునీటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపిన రణధీర్**




మేకార్తి దినపత్రిక

నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం బికే ఉప్పునుంతల గ్రామంలో సర్వీస్ నౌ మరియు యునీటెడ్ వే హైదరాబాద్ సంస్థ ఆధ్వర్యంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఆ అభివృద్ధిలో భాగంగా గ్రామ ప్రజలకు ఫిల్టర్ వాటర్ కోసం ఆర్వో ప్లాంట్, నీటి సదుపాయం కోసం ఒక మినీ ట్యాంక్ మరియు ఒక బోర్ వేయించడం జరిగింది. గ్రామంలో 25 సోలార్ స్ట్రీట్ లైట్స్, అదేవిధంగా 70 చెంచు కుటుంబాలకు రెండు నెలల సరుకులు, ఉపాధి హామీ పనిచేసే 70 మంది కూలీలకు వ్యవసాయ పనిముట్లు, గ్రామంలో శిథిలావస్థలో ఉన్న స్కూల్ ని పునర్నిర్మాణం, యువకులకు ఉపాధి కోసం కిరాణం, కటింగ్ షాప్, టిఫిన్ సెంటర్, మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ చేయడం జరిగింది. గ్రామాభివృద్ధికి సహకరించిన రణధీర్ కి యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ సంస్థ మరియు సర్వీస్ నౌ ప్రతినిధులు భరత్,జజూా రేఖా, ప్రియాంక, పల్లవి, రాములు, సతీష్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దేశవత్ లలిత, ఉప సర్పంచ్ మహమ్మద్ గౌస్, పంచాయతీ కార్యదర్శి గణేష్ పాల్గొన్నారు.

# ఫ్లెక్సీలను తొలగించండి పర్యావరణాన్ని కాపాడండి

**- జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్**



మేకార్తి దినపత్రిక

కొత్తగూడెం కలెక్టరేట్: కొత్తగూడెం నియోజకవర్గంలో గత కొంతకాలంగా అనుమతులు లేకుండా విచ్చలవిడిగా ఏర్పాటు చేస్తున్న ఫ్లెక్సీలను తొలగించాలని జై భీమ్ రావు భారత్ పార్టీ(జేబీపీ) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ గ్రీవెన్స్ డే ని పురస్కరించుకుని సోమవారం జిల్లా కలెక్టర్ అంకిత్ కు ఫిర్యాదు చేశారు.ఈ సంధర్భంగా కామేష్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంతో పాటు జాతీయ ప్రధాన రహదారుల సెంటర్ పోల్స్ కు అడ్డగోలుగా ఫ్లెక్సీలను ఏర్పాటు చేసి ప్రమాదాలకు కారణం అవుతున్న ఫ్లెక్సీ షాపుల యజమానులపై చర్యలు తీసుకోవాలని,విచ్చలవిడిగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం మూలంగా పర్యావరణానికి హాని కలిగించే విధంగా వారి చర్యలు ఉన్నాయన్నారు.కొత్తగూడెం కార్పొరేషన్ తో పాటు జిల్లాలోని వివిధ మండలాలలో ఏ విధమైన అనుమతులు లేకుండా పెద్ద పెద్ద హోర్డింగులను ఏర్పాటు చేసినా సంబంధిత మున్సిపల్ మరియు పంచాయితీ సిబ్బంది చర్యలు తీసుకోకుండా చూసి చూడనట్టు వ్యవహరించడం పలు అనుమానాలకు తావిస్తుందన్నారు.దేశవ్యాప్తంగా ప్లాస్టిక్ నిషేధం అమలులో ఉన్నప్పటికీ ఏ విధమైన అనుమతులు లేకుండా ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తున్న సదరు ఫ్లెక్సీ ప్రింటింగ్ యజమానులపై చర్యలు తీసుకుని ప్రకృతిని కాపాడాలని కోరారు.గతంలో ఇక్కడ కలెక్టర్ గా విధులు నిర్వహించిన అనుదీప్ జిల్లా అంతటా ఫ్లెక్సీ హోర్డింగ్ లను తొలగించిన విషయాన్ని ఈసందర్భంగా గుర్తు చేశారు.తక్షణమే స్పందించి కొత్తగూడెం కార్పొరేషన్ మరియు జిల్లాలోని వివిధ మండలాలలో పర్యావరణానికి హాని కలిగించే విధంగా ప్లాస్టిక్ తో కూడిన ఫ్లెక్సీలను ఏర్పాటు చేస్తున్న వారిపై వెంటనే చర్యలు తీసుకొని అనుమతులకు విరుద్ధంగా ఏర్పాటు చేసిన హోర్డింగులను తక్షణమే తొలగించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గంధం మల్లికార్జున రావు,జిల్లా ప్రధాన కార్యదర్శి మలోత్ వీరు నాయక్,అసెంబ్లీ అధ్యక్షుడు నాగుల రవికుమార్,కొండా విజయభాస్కర్,ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

# అడుగుల భజన పోటీలలో మొదటి బహుమతి పొందిన మాచారం బృందం

**- 20,000 నగదుతో పాటు టీం ను సన్మానించడం జరిగింది**



మేకార్తి దినపత్రిక

నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం ఉప్పునుంతల మండలంలో శ్రీరామనవమి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ వేడుకల సందర్భంగా గ్రామంలోని ఆలయ ప్రాంగణంలో అనేక సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. అడుగుల భజన పోటీలలో అమ్రాబాద్ మండలం మాచారం గ్రామానికి చెందిన భజన బృందం మొదటి బహుమతి 20వేల రూపాయల నగదు గెలుపొందారు. భజన పోటీల్లో గెలుపొందిన టీం ను నిర్వాహక కమిటీ సభ్యులు సన్మానించడం జరిగింది. మొదటి బహుమతి గెలుపొందినందుకు మాచారం గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. సాంస్కృతిక కళా నైపుణ్యాన్ని మర్చిపోకుండా ఉండాలనే ఉద్దేశంతో ఈ భజన పోటీలను నిర్వహించినట్లు నిర్వహణ కమిటీ సభ్యులు తెలిపారు. అడుగుల భజన పోటీలలో పాల్గొన్న యువకులను మాచారం గ్రామ పెద్దలు అభినందించారు.

# చందాపూర్ గ్రామానికి బీటీ రోడ్డు నిర్మాణ పనులు వెంటనే చేపట్టాలి

**- రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్న స్థానికులు**



మేకార్తి దినపత్రిక

నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం చందాపూర్ గ్రామానికి వెళ్లే దారిలో దాదాపు 6 నెలల క్రితం కంకర పరిచిన కాంట్రాక్టర్ ఇప్పటివరకు బీటీ రోడ్డు వేయడం మరిచిపోయారు. బీటీ రోడ్డు వేయకపోవడంతో కంకర తేలి పలుచోట్ల ప్రమాదాలు జరుగుతున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో కంకర తేలి వాహనదారులు మరియు స్థానికులు ప్రయాణానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి సమయంలో అయితే రోడ్డు సరిగ్గా కనిపించకపోవడంతో వాహనదారులు మరింత ఇబ్బందులకు గురవుతున్నారని గ్రామస్తులు పేర్కొన్నారు. ఎలాంటి ప్రమాదాలు తలెత్తక ముందుకే పై అధికారులు వెంటనే స్పందించి పెండింగ్ లో ఉన్న బీటీ రోడ్డు నిర్మాణ పనులను పూర్తి చేయాలని గ్రామ సర్పంచ్, నాయకులు, కార్యకర్తలు, యువకులు, గ్రామస్తులు తదితరులు కోరుతున్నారు.

# బొమ్మనపల్లి వెళ్లే ప్రధాన రహదారిపై కల్వర్టు పనుల్లో నిర్లక్ష్యం వహిస్తున్న కాంట్రాక్టర్

**- హెచ్చరిక బోర్డులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు**



మేకార్తి దినపత్రిక

నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట మండల పరిధిలోని బొమ్మనపల్లి వెళ్లే ప్రధాన రహదారిపై నక్కమర్రి వాగు వద్ద చేదురుబావి తండా సమీపంలో కల్వర్టు నిర్మాణ పనులు ప్రమాదాలకు కారణం అవుతున్నాయి. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల అక్కడ ఎలాంటి హెచ్చరిక బోర్డులు లేకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇటీవల రెండు ప్రమాదాలు చోటు చేసుకోగా ఆదివారం రాత్రి మరో ప్రమాదం చోటుచేసుకుంది. గుండమోని బచ్చలయ్య తన భార్యతో కలిసి ద్విచక్ర వాహనంపై అచ్చంపేట నుండి బొమ్మనపల్లి వెళుతుండగా రహదారి సరిగ్గా ఉందని భావించి కల్వర్టు కోసం తవ్విన గుంతను గమనించకపోవడంతో వాహనం అందులో పడిపోయింది. ఈ ప్రమాదంలో అతని భార్య తలకు తీవ్ర గాయాలయ్యాయి. సమయానికి అటుగా వెళుతున్న బీసీఎఫ్ స్టేట్ సెక్రటరీ డాక్టర్ నారమోని నరేష్ యాదవ్ 108కు సమాచారం అందించారు. గాయపడిన వారిని వెంటనే ఆసుపత్రికి తరలించారు. ఇప్పటికే పలుమార్లు ప్రమాదాలు జరిగినప్పటికీ కాంట్రాక్టర్ ఎలాంటి భద్రత చర్యలు తీసుకోకపోవడం పట్ల స్థానికులు మండిపడుతున్నారు. ఈ ఘటన కు కారణమైనటువంటి కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని వాహనదారులు డిమాండ్ చేస్తున్నారు. అధికారులు స్పందించి కల్వర్టు నిర్మాణ ప్రదేశంలో తగిన భద్రతా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# మద్దిమడుగులో అంగరంగ వైభవంగా హనుమాన్ జయంతి ఏర్పాట్లు పూర్తి

**భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలనిద ఆలయ చైర్మన్**



మేకార్తి దినపత్రిక

నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం పదరా మండలం మద్దిమడుగు క్షేత్రంలో శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి జయంతి వేడుకలు మార్చి 31 నుంచి ఏప్రిల్ రెండో తేదీ వరకు అంగరంగ వైభవంగా జరగనున్నాయి. మూడు రోజులపాటు రుద్రయాగ మహోత్సవాలు అదేవిధంగా ఏప్రిల్ 2 వ తేదీన హనుమాన్ గాయత్రి మహా యజ్ఞం నిర్వహించనున్నారని ఆలయ ప్రధాన అర్చకులు తెలిపారు. ఈ జయంతి వేడుకల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఆంజనేయ స్వామి వారి కృపకు పాత్రులు కావాలని దేవస్థాన కమిటీ చైర్మన్ దేశవత్ రాములు మరియు ఈవో నరసింహులు పిలుపునిచ్చారు. హనుమాన్ జయంతి ఉత్సవాల సందర్భంగా భక్తుల కోసం అన్ని రకాల సదుపాయాలను ఏర్పాటు చేసినట్లు ఆలయ నిర్వహణ కమిటీ సభ్యులు తెలిపారు. జయంతి వేడుకల్లో నియోజకవర్గ ప్రజలంతా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# క్వారీలో పడి మృతిచెందిన చిన్నారుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి..

**- ఆధార్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కంటే కేశవ గౌడ్..**





మేకార్తి దినపత్రిక

సత్తుపల్లి మండలంలోని ఎన్టీఆర్ కాలనీలో క్వారీలో పడి మృతి చెందిన చిన్నారుల కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని ఆధార్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు కంటే కేశవ గౌడ్ డిమాండ్ చేశారు. సోమవారం మృతి చెందిన చిన్నారుల కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించి వారి మృతికి గల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇది ముమ్మాటికి ప్రభుత్వ హత్యానని ఆరోపించారు. ఊరు సమీపంలో అక్రమంగా క్వారీలకు అనుమతులు ఇచ్చి చిన్నారుల ప్రాణాలను బలి తీసుకోవడం సరైనది కాదన్నారు. ఈ క్వారీలకు అనుమతులు ఇచ్చిన అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా మృతుల కుటుంబాలకు రెండు కోట్ల ఎక్స్గ్రేషియా తో పాటు ఆ కుటుంబంలోని సభ్యులకు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని కోరారు. ఆ కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోలేని పక్షంలో తమ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలువురు ఆధార్ పార్టీ తుంగ హరికృష్ణ.నాయకులు ఉన్నారు.

PRINTED,PUBLISHED & OWNED BY MEKARTHI SRINIVAS, Printed at SUNDAY PRINTING PRESS, H.No. 3-4297, SARASWATHI COMPLEX,SVN COLONY GUNTUR,ANDHRA PRADESH-522006.& Published from H.No. 12-166, RAJIV NAGAR,MUSTABAD, RAJANNA SIRICILLA DISTRICT-505404 TELANAGNA,.
RNI No.TGTEL /25/A2356,Editor : MEKARTHI SRINIVAS, Cell: 9014726022.e-mail: MEKARTHI DINAPATRIKA@gmail.com